విలేకరులు కావలెను

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్
రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న
పరివర్తన అవాజ్ దినపత్రికలో
పనిచేయుటకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్,
నియోజకవర్గ ఆర్.సిలు,
మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఉత్సాహం కలిగిన
యువతీ, యువకులు కావలెను.

సీనియర్లకు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.

పరివర్తన ఆవాజ్

TGBIL/25/A2214 తెలుగు ఉర్దూ దినపత్రిక

PARIVARTHANA AWAAZ

పేపర్‌లో యాడ్స్ కొరకు
సంప్రదించండి
9704903467
8886183468

కామారెడ్డి - హైదరబాద్ - వరంగల్ - సంగారెడ్డి | 11-11-2026 బుధవారం | సంపుటి:02 సంచిక : 42 రూ॥ 5-00 పేజీలు : 3

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ రవిచంద్ర



వరంగల్ జిల్లా ప్రతినిధి పరివర్తన అవాజ్ తెలుగు దినపత్రిక నవంబర్ 10: రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావును కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.ఎంపీ రవిచంద్ర హైదరాబాద్ తెలంగాణ భవన్ లో మంగళవారం బీఆర్ఎస్ కార్యనిర్వహక అధ్యక్షులు, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ నుమర్యాదపూర్వకంగా కలిసి మిఠాయిలు అందజేసి దీపావళి శుభాకాంక్షలు చెప్పారు.

వడ్డీ రహిత సమాజ స్థాపనే లక్ష్యం

వరంగల్‌లో వడ్డీ రహిత సూక్ష్మ రుణాల ప్రచార కార్యక్రమం ప్రారంభం.



వరంగల్ జిల్లా ప్రతినిధి పరివర్తన అవాజ్ తెలుగు దినపత్రిక నవంబర్ 10:వడ్డీ రహిత ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహిస్తూ,నైతిక ఆర్థిక ప్రత్యామ్నాయాలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యంగా వరంగల్ మండి బజార్‌లోని సేవా బ్యాంక్‌లో 'వడ్డీ రహిత సూక్ష్మ రుణాలకు మద్దతు'ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి సేవా బ్యాంక్ జిల్లా అధ్యక్షుడు ఖాలిద్ సయీద్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..'మన ఉమ్మడి కల..వడ్డీ రహిత సమాజం'అనే నినాదంతో ఈ ప్రచారాన్ని చేపట్టినట్లు తెలిపారు.పేద కుటుంబాలు,చిన్న వ్యాపారులు,కార్మికులకు వడ్డీ లేని ఆర్థిక సహాయం అందించడంతో పాటు,వడ్డీ రహిత ఆర్థిక వ్యవస్థ ప్రాధాన్యతను ప్రజలకు వివరించనున్నట్లు పేర్కొన్నారు.ఎస్ఆర్‌డీఎఫ్ ఆధ్వర్యంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో సేవా,ఖిద్మత్ సహకార రుణ సంఘాలు,కర్ణాటకలో కారుణ్య సంస్థ ద్వారా ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని హైదరాబాద్ ప్రధాన కార్యాలయ ప్రతినిధి మహమ్మద్ ఖాలిద్ తెలిపారు.ప్రస్తుతం 45 శాఖల ద్వారా 1.20 లక్షల మందికి పైగా సభ్యులకు సేవలందిస్తున్నామని,ఇప్పటివరకు 57 వేల మందికి పైగా వడ్డీ లేని రుణాలతో లబ్ధి పొందారని వివరించారు.విజన్--2030లో భాగంగా మరో 100 శాఖలను ఏర్పాటు చేసి,సభ్యుల సంఖ్యను ఐదు లక్షలకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు.తెలంగాణ,ఆంధ్రప్రదేశ్‌లతో పాటు ఉత్తర భారతదేశంలోనూ కార్యకలాపాలను విస్తరించనున్నట్లు చెప్పారు.ఆర్థిక సమ్మిళితత్వం,సామాజిక అభివృద్ధికి దోహదపడే ఈ ఉద్యమంలో ప్రజలు భాగస్వాములు కావాలని ఎస్ఆర్‌డీఎఫ్ ప్రతినిధులు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో తాహిర్ నవాబ్, జహీరుద్దీన్, అబ్దుల్ ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

కారా చట్టం ద్వారా దత్తత తీసుకోవ్షలి- డాక్టర్ అనితా రెడ్డి

అక్రమ దత్తత చెల్లదు, చట్టపరమైన చర్యలు తప్పవు



వరంగల్ జిల్లా ప్రతినిధి పరివర్తన అవాజ్ తెలుగు దినపత్రిక నవంబర్ 10: అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్, ఫార్మర్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్, కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు డాక్టర్ అనితా రెడ్డి హన్మకొండ లోని శిశుగృహను సందర్శించారు పిల్లల కేర్ అండ్ ప్రొటెక్షన్ అడిగి తెలుసుకున్నారు పిల్లలతో అమ్మలా సమయం గడిపి పిల్లలకు కబుర్లు చెప్పి ఆడించారు, పిల్లలకు, సిబ్బందికి స్వీట్స్ అందించారు, ఏ అవసరం ఉన్న తను సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు, సిబ్బంది కి పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని అన్నారు, డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలమేరకు చట్ట బద్ధంగా దత్తత ప్రక్రియ పూర్తి చేయాలని, చట్ట బద్ధతలేని దత్తత చెల్లదని, ప్రభుత్వం కారా (CARA) చట్టం ప్రకారం పిల్లల దత్తత తీసుకోవాలని, అక్రమ దారులలో దత్తత తీసుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని అన్నారు, పిల్లలు వద్దను కున్నవారు ప్రభుత్వానికి పిల్లలను సరెండర్ చేయవచ్చని అంతేకానీ పిల్లలను చెత్తకుండీలలో, ముళ్ళపొదలలో విసిరేయవద్దని విజ్ఞప్తి చేసారు, పిల్లల లేక ఎందరో బాధపడు తున్నారని అన్నారు, శిశు గృహ లో ఉన్న పిల్లల దత్తత ప్రక్రియ సంబంధిత అధికారులు త్వరగా పూర్తిచేయాలని, అప్పుడు వారికి కుటుంబాన్ని అందించి కొత్త జీవితాన్ని బహుమతిగా అందించినవారమవుతామని అన్నారు, అక్రమదత్తతలు ఆగాలంటే , దత్తత చట్టం పై గ్రామీణ స్థాయి నుండి నగర స్థాయి వరకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు, శిరీష సిబ్బంది పాల్గొన్నారు

ప్రధాన తాగునీటి పైపులైన్ మరమ్మతు పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న



జిడబ్ల్యూఎంసి వరంగల్ జిల్లా ప్రతినిధి పరివర్తన అవాజ్ తెలుగు దినపత్రిక, నవంబర్ 10: దేశాయిపేట ప్రధాన ఫిల్టర్ బెడ్ నుంచి ఎంజీఎం ఆసుపత్రి, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, ఎల్బీ కళాశాల, వరంగల్ డెయిరీతో పాటు కాకతీయ కాలనీ తదితర ప్రాంతాలకు తాగునీరు సరఫరా చేసే ప్రధాన పైపులైన్ మరమ్మతు, మార్పిడి పనులను వేగవంతంగా పూర్తి చేసి, నీటి సరఫరాను పునరుద్ధరించాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వెంకన్న అధికారులను ఆదేశించారు.మంగళవారం ములుగు రోడ్డు వద్ద కొనసాగుతున్న ప్రధాన పైపులైన్ మార్పిడి పనులను కమిషనర్ ఇంజినీరింగ్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిజాం కాలం నాటి సుదీర్ఘకాలంగా వినియోగంలో ఉన్న పాత పైపులైన్‌లో ఏర్పడిన లీకేజీల కారణంగా మరమ్మతు పనుల్లో భాగంగా కొత్త పైపులైన్ ఏర్పాటు చేస్తున్న తీరును పరిశీలించి, పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని సూచించారు.నిప్రత్యేకించి ఎంజీఎం, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల వంటి ప్రధాన వైద్య సంస్థలకు తాగునీటి సరఫరాలో అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా ఎల్బీ కళాశాల, వరంగల్ డెయిరీ, కాకతీయ కాలనీ తదితర ప్రాంతాల ప్రజలకు సైతం నీరు అందేలా త్వరతగతిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.నిపైపులైన్ పనులు పూర్తయిన వెంటనే పరీక్షలు నిర్వహించి, తాగునీటి సరఫరాను అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టం చేశారు.నగర ప్రజలకు, ముఖ్యంగా ఆసుపత్రులకు నిరంతర తాగునీటి సరఫరా కల్పించడంలో అధికారులు అత్యంత ప్రాధాన్యతతో పనిచేయాలని కమిషనర్ సూచించారు.ఈ పర్యటనలో సూపరింటెండెంట్ ఇంజినీర్ రాజ్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రవికుమార్, సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధులతో దీపావళి సంబరాలు అనురాగ్ సొసైటీ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి

వృద్ధుల ముఖాలలో వెలిగిన దీపావళికాంతులు



వరంగల్ జిల్లా ప్రతినిధి పరివర్తన అవాజ్ తెలుగు దినపత్రిక నవంబర్ 10: అనురాగ్ హెల్పింగ్ సొసైటీ ఆధ్వర్యంలో కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు డాక్టర్ అనితా రెడ్డి హన్మకొండ కే.యు పక్కన గల లార్డ్ వృద్ధుల ఆశ్రమం సందర్శించి దీపావళి పండుగ జరుపుకోవడం జరిగింది, అనంతరం మల్లికాంబమనోవికాస కేంద్రం పిల్లలు , ఆనంద నిలయం అనాథ పిల్లల ఆశ్రమం లో సైతం దీపావళి సంబరాలు నిర్వహించడం జరిగింది, కాకరపుల్లలు, చిచ్చు బుడ్డిలు, బూచక్రాలు తదితర దీపావళి టపాసులు అందించడమే కాక వారితో కలిసి టపాసులు కాల్చి దీపావళి సంబరాలను ప్రారంభించి పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ఆనందంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ గత ముపై సంవత్సరాలుగా ఇంట్లో పండుగ జరుపుకోలేదని ఇలాంటి ఆశ్రమాలలో,వృద్ధులు, దివ్యాంగులు, అనాథ పిల్లలతో నే పండుగలు జరుపుకుంటామని అన్నారు, మనం ఇంట్లో పండుగ జరుపుకుంటే మనం మాత్రమే ఆనందంగా ఉంటామని, పండుగ అంటే మనం మాత్రమే సంతోషంగా ఉండటం కాదని పదిమందిని సంతోషపెట్టడమే నిజమైన పండుగ అన్నారు, అందుకే ఈ మలిదశకు చేరిన వృద్ధులు, తొలి దశలో ఉన్న పిల్లలతో పండుగ సంబరంగా నిర్వహించామని, టపాసులు చూడగానే వారి ముఖాలలో వెల్లి విరిసిన ఆనందం మనస్సుకు సంతృప్తిని అందించిందని అన్నారు, వారికి తమకు ఎవరూ లేరన్న భావన పోయి తమకు అందరూ ఉన్నారన్న భావన కల్పించిన వారమైనామని ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు సంతోష పడ్డారని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు,మానవ సేవే మానవ సేవ అని, భగవంతుడు సైతం తోటి వారికి సేవ చేసినప్పుడే మనకు దీవెనలు అందిస్తారని అన్నారు పదిమంది మంచి కోరితే మనకు మంచి జరుగుతుందని ఈ దీపావళి అందరి జీవితాలలో వెలుగు నింపాలని లక్ష్మి దేవి ప్రతి ఇంట సిరులు కురిపించి కరుణించాలని కోరుకుంటూ అందరికి మిఠాయిలు అందించి డాక్టర్ అనితా రెడ్డి పండుగ శుభాకాంక్షలు తెలియసారు, ఈ కార్యక్రమం లో డాక్టర్ అనితా రెడ్డి, నరేష్,దీపిక, రామలీల, కళ్యాణ్ ,తదితరులు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్‌లకు 50 మంది ప్రతిభావంతులైన విద్యార్థుల ఎంపిక

వరంగల్, హనుమకొండ, కాజీపేటకు చెందిన 184 మంది విద్యార్థుల హాజరు

రాత పరీక్ష, ఇంటర్వ్యూల ఆధారంగా ఎంపిక



వరంగల్ జిల్లా ప్రతినిధి పరివర్తన అవాజ్ తెలుగు దినపత్రిక నవంబర్ 10: 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి పీపుల్స్ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ ట్రస్ట్, హైదరాబాద్ ఆధ్వర్యంలో ముస్లిం వెల్ఫేర్ సొసైటీ, వరంగల్ సహకారంతో నిర్వహించిన స్కాలర్‌షిప్ స్క్రీనింగ్ పరీక్ష హనుమకొండలోని లష్కర్ బజార్‌లో ఉన్న ముస్లిం వెల్ఫేర్ సొసైటీ కార్యాలయంలో విజయవంతంగా నిర్వహించారు.ఈ పరీక్షకు వరంగల్, హనుమకొండ, కాజీపేట ప్రాంతాలకు చెందిన వివిధ పాఠశాలల నుంచి మొత్తం 184 మంది విద్యార్థులు హాజరై తమ విద్యా ప్రతిభను ప్రదర్శించారు. రాత పరీక్ష అనంతరం అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 70 మంది విద్యార్థులను ఇంటర్వ్యూలకు ఎంపిక చేశారు. జనరల్ నాలెడ్జ్‌తో పాటు పలు అంశాలపై నిర్వహించిన ఇంటర్వ్యూలు, రాత పరీక్షలో సాధించిన ప్రతిభ ఆధారంగా చివరకు 50 మంది విద్యార్థులను స్కాలర్‌షిప్‌లకు ఎంపిక చేశారు.ఈ కార్యక్రమానికి ముస్లిం వెల్ఫేర్ సొసైటీ, వరంగల్ అధ్యక్షుడు మొహమ్మద్ సిరాజ్ అహ్మద్ అధ్యక్షత వహించగా, పీపుల్స్ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ ట్రస్ట్, హైదరాబాద్ అధ్యక్షుడు డాక్టర్ మొహమ్మద్ మతీనుద్దీన్ ఖాద్రీ పర్యవేక్షణలో కార్యక్రమం నిర్వహించారు.నిహైదరాబాద్ నుంచి ముఖ్య పరీక్షకులు, అతిథులుగా మొహమ్మద్ మొయిజుద్దీన్, మొహమ్మద్ షాబుద్దీన్, మొహమ్మద్ యూనుస్, డాక్టర్ గులాం కిర్మానీ, సయ్యద్ మామూన్ అహ్మద్, మొహమ్మద్ సాదిక్ పటేల్, సయ్యద్ ముజమ్మిల్, మొహమ్మద్ అబ్దుల్ షహబాజ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ మహమ్మద్ మతీనుద్దీన్ ఖాద్రీ మీడియాతో మాట్లాడుతూ,... విద్యార్థులను ప్రోత్సహించడంతో పాటు వారిలోని విద్యా ప్రతిభను గుర్తించి, అర్హులైన ప్రతిభావంతులకు ఆర్థిక సహాయం అందించడంలో ఇటువంటి స్కాలర్‌షిప్ పరీక్షలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. పరీక్షలో పాల్గొన్న విద్యార్థులందరూ మంచి ప్రతిభ కనబరిచారని ప్రశంసించారు. వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.ముస్లిం వెల్ఫేర్ సొసైటీ, వరంగల్ అధ్యక్షుడు మొహమ్మద్ సిరాజ్ అహ్మద్ మాట్లాడుతూ, విద్య అనేది విద్యార్థుల భవిష్యత్తుతో పాటు సమాజ అభివృద్ధికి దోహదపడే అత్యంత శక్తివంతమైన సాధనమని పేర్కొన్నారు. ప్రతిభావంతులైన, అర్హులైన విద్యార్థులను గుర్తించి, ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఉన్నత విద్యను అభ్యసించేలా ప్రోత్సహించడమే ఈ స్కాలర్‌షిప్ పరీక్షల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులు తమ విద్యా లక్ష్యాలను సాధించేందుకు అవసరమైన అన్ని అవకాశాలు కల్పించాలని అన్నారు. విద్యా రంగానికి సంబంధించిన కార్యక్రమాలకు ముస్లిం వెల్ఫేర్ సొసైటీ నిరంతరం సహకారం అందిస్తుందని, విద్యార్థుల సంక్షేమం, అభ్యున్నతికి కృషి చేస్తున్న సంస్థలతో సమన్వయంతో పనిచేస్తుందని స్పష్టం చేశారు.పరీక్షల నిర్వహణలో మీర్జా చిష్టీ హసన్, ఖైరున్నీస్రీన్, మహమూద్ అలీ, మొహమ్మద్ సలీం అహ్మద్, మొహమ్మద్ సమీవుద్దీన్, ఖాజా అఖ్తర్ మొహియుద్దీన్, సయ్యద్ ఇష్తెఖారుద్దీన్, ఖాజా అబ్దుల్ రహీమ్ లయీక్, మీర్జా ఫతావుల్లా బేగ్ రియాజ్, కరమ్ అలీ ఖాన్, మొహమ్మద్ సాజిద్ అఖీల్, మొహమ్మద్ అబ్దుల్ ముక్తదీర్, సయ్యద్ సర్వర్ మొహియుద్దీన్ హుస్సేనీ, సయ్యద్ అఫ్రఖ్, అహ్మద్ ఖాన్ తదితరులు చురుకుగా సహకరించారు.హాస్టల్‌కు చెందిన బాలికలు కూడా పరీక్షల ఇన్విజిలేటర్లుగా పాల్గొని పరీక్షల నిర్వహణకు సంబంధించిన వివిధ కార్యక్రమాల్లో తమ సహాయ సహకారాలు అందించారు. స్కాలర్‌షిప్ పరీక్ష విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన విద్యార్థులు, పాఠశాలల యాజమాన్యాలు, పరీక్షల సిబ్బంది, వాలంటీర్లకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

మృతుల కుటుంబాలను పరామర్శించి, నివాళులర్పించిన ఎమ్మెల్యే నాయిని.




హన్మకొండ జిల్లా ప్రతినిధి పరివర్తన అవాజ్ తెలుగు దిన పత్రిక నవంబర్ 10: వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మంగళవారం హనుమకొండలోని 5వ డివిజన్‌లో పర్యటించి ఇటీవల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా హనుమకొండ 5వ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కె. (రాధా) రాణి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ విషాద సమయంలో వారికి మనోధైర్యం కల్పిస్తూ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.నిఅనంతరం ఉమ్మడి వరంగల్ జిల్లాలో మొట్టమొదటి ఆడియో రికార్డింగ్ స్టూడియోను స్థాపించిన శీతాల రాఘవేందర్ అనారోగ్యంతో మృతి చెందడంతో వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కళారంగానికి, ఆడియో రికార్డింగ్ రంగానికి ఆయన అందించిన సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. వారి మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఆప్తులను కోల్పోవడం కుటుంబ సభ్యులకు తీరని లోటని, ఈ కష్ట సమయంలో వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో 5వ డివిజన్ మాజీ కార్పొరేటర్ పోతుల శ్రీమన్నారాయణ , డివిజన్ అధ్యక్షురాలు సోమ కరుణశ్రీ ,భద్రఖాళీ ఆలయ ధర్మకర్త సురేష్,మహిళా నాయకురాళ్లు దాసరి రాజేశ్వరి, కునమల్ల అనిత, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


లష్కర్ సింగారం అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ, ఎమ్మెల్యే నాయిని



హన్మకొండ జిల్లా ప్రతినిధి పరివర్తన అవాజ్ తెలుగు దినపత్రిక నవంబర్ 10: వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 53వ డివిజన్ పరిధిలోని లష్కర్ సింగారం కాలనీలో స్థానిక నాయకులు, కాలనీ వాసులు ఏర్పాటు చేసిన ఆర్చ్‌ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులను ఉద్దేశించి మాట్లాడిన ఎమ్మెల్యే, లష్కర్ సింగారం ప్రాంతంతో తనకు చిన్ననాటి నుంచి అనుబంధం ఉందని, ఎన్నో ఏళ్లుగా ఈ ప్రాంతాన్ని చూస్తున్నానని గుర్తుచేసుకున్నారు.బడుగు, బలహీన వర్గాల ప్రజలు అధికంగా నివసించే ఈ కాలనీ అభివృద్ధికి గతంలో సరైన ప్రాధాన్యత లభించలేదని పేర్కొన్నారు. తాను చిన్ననాటి నుంచి తిరిగిన ప్రాంతానికి ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కాలనీ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని హామీ ఇచ్చారు.కాలనీలో ఉన్న రోడ్లు, డ్రైనేజీలు, ఇతర మౌలిక వసతుల సమస్యలను పరిష్కరించేందుకు ఈ నెలలోనే అన్ని పనులకు సంబంధించిన అంచనాలు (ఎస్టిమేషన్లు) సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఇప్పటికే ప్రారంభం కావాల్సిన కొన్ని పనులు పెండింగ్‌లో ఉన్నాయని తన దృష్టికి వచ్చిందని, వాటిని వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించినట్లు చెప్పారు. కాలనీలో ఏయే సమస్యలు ఉన్నాయో గుర్తించి వారం రోజుల్లోపు పూర్తి వివరాలతో అంచనాలు సిద్ధం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు.ఎన్నికల సమయంలో ఇదే కాలనీలో ప్రజల మధ్యకు వచ్చి వారి ఆశీర్వాదం కోరానని, నేడు ఎమ్మెల్యేగా తిరిగి వచ్చి వారి సమస్యలను పరిష్కరించే అవకాశం లభించడం తనకు సంతోషంగా ఉందని అన్నారు. కేవలం హామీలు ఇచ్చి వెళ్లిపోవడం కాకుండా, తిరిగి ఈ నెలలోనే కాలనీకి వస్తానని, అప్పటిలోగా అభివృద్ధి పనులకు సంబంధించిన స్పష్టమైన కార్యాచరణతో ప్రజల ముందుకు వస్తానని హామీ ఇచ్చారు.ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే తెలిపారు. కాలనీలో ఇళ్లు లేని అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలను స్థానిక నాయకులు సేకరించి జాబితా రూపొందించి అందించాలని సూచించారు. అర్హత కలిగిన ఏ ఒక్కరూ సంక్షేమ పథకాల ప్రయోజనాలకు దూరం కాకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.నిసమ్మయ్య నగర్ ఎస్పీఆర్ స్కూల్ సమీపంలో, కాజీపేట ప్రాంతాలలో కొత్త గృహ నిర్మాణ ప్రాజెక్టులు రానున్నాయని తెలిపారు. ఇల్లు లేని నిరుపేద కుటుంబాల్లో అర్హులైన వారికి ఈ గృహాలను కేటాయించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. గతంలో కూడా స్లమ్ ప్రాంతాలను గుర్తించి, అక్కడి నిరుపేద కుటుంబాలకు ఇళ్లను మంజూరు చేసేలా చర్యలు చేపట్టామని గుర్తుచేశారు.నిలష్కర్ సింగారం కాలనీ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని, ప్రజలు ఆశించిన దానికంటే మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కాలనీ పెద్దలు, మహిళలు, యువకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

నేడు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేతుల మీదుగా శంకుస్థాపన.. ఏర్పాట్లపై అధికారులతో సమీక్షని

హన్మకొండ జిల్లా ప్రతినిధి పరివర్తన అవాజ్ తెలుగు దినపత్రిక నవంబర్ 10: కాజీపేటలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు ప్రభుత్వం రూ.10 కోట్లతో కేటాయించిన స్థలాన్ని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి మంగళవారం సందర్శించి పరిశీలించారు.కాజీపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (పెద్దబడి) ప్రాంగణంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో, నేడు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క చేతుల మీదుగా పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నారు.ఈ నేపథ్యంలో శంకుస్థాపన చేయనున్న ప్రాంతాన్ని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్థానిక నాయకులు, సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కార్యక్రమానికి సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లు, స్థల పరిస్థితులు, వేదిక ఏర్పాటు, ఇతర మౌలిక సదుపాయాలపై అధికారులతో చర్చించారు. శంకుస్థాపన కార్యక్రమానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు సమన్వయంతో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు ద్వారా ఈ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి రావడంతో పాటు, ప్రభుత్వ విద్యా వ్యవస్థ మరింత బలోపేతం కానుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యంగా సామాన్య, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్యను చేరువ చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పాఠశాలలను ఏర్పాటు చేస్తోందని తెలిపారు.నేడు జరగనున్న శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక నాయకులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సూచించారు.ఈ పర్యటనలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణలో న్యాయవాదుల పాత్ర కీలకం

ఐ ఎల్ పి ఎ రాష్ట్ర సదస్సు పోస్టర్ ఆవిష్కరణ చేసిన పచ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



హన్మకొండ జిల్లా ప్రతినిధి పరివర్తన అవాజ్ తెలుగు దినపత్రిక నవంబర్ 10 ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ లో ప్రజాస్వామ్య రక్షణ ద్వారానే ప్రజలు రక్షించబడతారని, ప్రజాస్వామ్య రక్షణలో న్యాయవాదులు కీలకపాత్ర పోషించాలని వరంగల్ పచ్చిమ ఎమ్మెల్యే నాయిని రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా కేంద్రం పచ్చిమ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ 6వ రాష్ట్ర సదస్సు కరపత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. రాజకీయ విలువలు, రాజ్యాంగ హక్కులు, మానవీయ విలువల గూర్చి సామాన్య ప్రజలకు తెలియాల్సిన అవసరముందని, రాజకీయ పార్టీలతో అన్ని పనులు కావని, విలువలు, హక్కుల బోధనలో న్యాయవాదులు ముందుంటే ఆ సమాజంలో స్వేచ, సమానత్వం తొందరగా వస్తుందని అన్నారు. రాష్ట్ర పంచాయతీ రాజ్ మంత్రి సీతక్కతో సహా హై కోర్టు మాజీ న్యాయమూర్తి, సీనియర్ సిటిజన్స్ కమీషన్ కమీషనర్ ఈద తిరుమలదేవి, వరంగల్ జిల్లా జడ్జి వి.బి నిర్మలా గీతాంబ, హనుమకొండ జిల్లా జడ్జి ఎం.ఆర్ సునీత తో పాటు వివిధ రంగాల మేధావులు హాజరయ్యే ఐ ఎల్ పి ఎ రాష్ట్ర సదస్సును ఈ నెల 14 న హనుమకొండ హంటర్ రోడ్ 'డి' కన్వెన్షన్ లో నిర్వహించడం గొప్ప విషయమని, ఈ రాష్ట్ర సదస్సుకు న్యాయవాదులు పెద్ద ఎత్తున్న హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐ ఎల్ పి ఎ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ సదస్సు కన్వీనర్ చిల్ల రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ సామాజిక న్యాయం ప్రధాన ఎజెండాగా కార్యక్రమాలు చేస్తున్న ఐ ఎల్ పి ఎ రాష్ట్ర సదస్సులో ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు రాష్ట్రంలోని అన్ని బార్ ల నుండి న్యాయవాదులు, న్యాయ విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఐ ఎల్ పి ఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిని నరేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు తీగల జీవన్ గౌడ్, రాష్ట్ర కమిటీ సభ్యులు జన్ను పద్మ, జిల్లా నాయకులు పూసపల్లి శ్రీనివాస్, నమ్మనీ చంద్రశేఖర్, జంగా స్వప్న, గురిమిల్ల రాజు, ఎలమాద్రి రవి, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

కాకాజీ కాలనీలో డ్రైనేజీ కల్వర్ట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని



హన్మకొండ జిల్లా ప్రతినిధి పరివర్తన అవాజ్ తెలుగు దినపత్రిక నవంబర్ 10:వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 7వ డివిజన్ కాకాజీ కాలనీలో డ్రైనేజీ కల్వర్ట్ నిర్మాణ పనులకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మంగళవారం స్థానిక నాయకులతో కలిసి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ.. కాకాజీ కాలనీ పరిధిలో ఆసుపత్రులు అధికంగా ఉన్న నేపథ్యంలో ఈ ప్రాంతంలో ప్రజలు, రోగులు, వాహనదారులకు ఎలాంటి రవాణా ఇబ్బందులు కలగకుండా నిర్మాణ పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేసి వీలైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టం చేశారు.నిర్మాణ పనులు జరుగుతున్న సమయంలోనూ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, రాకపోకలకు అంతరాయం లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని, మౌలిక వసతుల కల్పనలో ఎక్కడా రాజీ పడబోమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక డివిజన్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వేయి స్తంభాల దేవాలయంలో కార్తిక మాసోత్సవాలు ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్

భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి జ్యోతి ప్రజ్వలన చేసిన ఎమ్మెల్యే నాయిని..నినికులమతాలకు అతీతంగా భక్తి చైతన్యాన్ని పెంపొందించే పవిత్ర మాసం కార్తీక మాసం: నాయిని



హన్మకొండ జిల్లా ప్రతినిధి పరివర్తన అవాజ్ తెలుగు దినపత్రిక , నవంబర్ 10:హనుమకొండలోని చారిత్రక శ్రీ రుద్రేశ్వర స్వామి (వేయి స్తంభాల దేవాలయం) ఆలయంలో కార్తీక మాసోత్సవాలు మంగళవారం భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ పక్షాన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్తీక మాసోత్సవాలను లాంఛనంగా ప్రారంభించారు.తెల్లవారుజామున బ్రాహ్మీ ముహూర్తంలో మంగళ వాయిద్యాల నడుమ ఉత్తిష్ఠ గణపతి ఆరాధనతో ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. అనంతరం రుద్రేశ్వర స్వామివారికి 11 లీటర్ల ఆవుపాలతో మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించడంతో పాటు సామూహిక రుద్రాభిషేకాలు జరిపించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కార్తీక మాసం భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని, భక్తిభావాన్ని పెంపొందించే అత్యంత పవిత్రమైన మాసమని పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళలు కులమతాలకు అతీతంగా సామూహికంగా దీపాలు వెలిగించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించడం ఈ మాసం ప్రత్యేకత అని తెలిపారు. ఎంతో చారిత్రక ప్రాశస్త్యం కలిగిన వేయి స్తంభాల దేవాలయంలో పరమశివుడిని దర్శించుకుని, ప్రత్యేక పూజల్లో పాల్గొనడం ఎంతో ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పుప్పాల ప్రభాకర్, నాగరాజు, తోట వెంకటేశ్వర్లు, బోడ డిన్న తదితరులు పాల్గొన్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి డి. అనిల్ కుమార్, ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ ఎమ్మెల్యేకు తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు అందించి ఆశీర్వచనం చేశారు.

బాధిత కుటుంబానికి 5 లక్షల రూపాయల ఎల్ ఓ సి చెక్కును అందజేసిన

వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య



హన్మకొండ జిల్లా ప్రతినిధి పరివర్తన అవాజ్ తెలుగు దినపత్రిక నవంబర్ 10:హనుమకొండకు చెందిన మహ్మద్ ఆదిల్ అహ్మద్ అనే బాలుడు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుండగా, అతని చికిత్స కోసం వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ప్రత్యేక శ్రద్ధ వహించి రూ.5 లక్షల రూపాయల ఎల్ ఓ సి మంజూరు చేయించారు.మంజూరైన ఎల్ ఓ సి నీ మంగళవారం కనకదుర్గ కాలనీలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆపత్కాలంలో తమకు ఆర్థిక సహాయాన్ని అందించి అండగా నిలిచిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కి బాధిత కుటుంబ సభ్యులు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు.

కిసాన్ మేళా నిర్వహణకు శాఖల సమన్వయంతో పకడ్బంది ఏర్పాట్లు చేయాలి.

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ జిల్లా ప్రతినిధి పరివర్తన అవాజ్ తెలుగు దిన పత్రిక నవంబర్ 10: జిల్లా కలెక్టరేట్‌లో మంగళవారం వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో నిర్వహించబోయే కిసాన్ మేళా నిర్వహణకు సంబంధించి ముందస్తు ప్రణాళిక, ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులకు పంటల సాగుపై అవగాహన కల్పించేందుకు కిసాన్ మేళాలో వివిధ శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక స్టాల్లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.నిఎల్‌నినో ప్రభావంతో భూగర్భ జలాలు తగ్గే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని అధిక నీటి అవసరం లేని ఆరుతడి పంటల సాగు, ప్రత్యామ్నాయ పంటల ఎంపిక, నీటి పొదుపు విధానాలపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఆరుతడి పంటల సాగు ద్వారా పెట్టుబడి వ్యయాన్ని తగ్గించుకుంటూ మెరుగైన దిగుబడులు సాధించే విధానాలను వివరించాలన్నారు.అదేవిధంగా రైతులకు బ్యాంకుల ద్వారా పంట రుణాలు, వ్యవసాయానికి సంబంధించిన ఇతర రుణాలు, సోలార్ పథకాల ద్వారా కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. రైతులకు అవసరమైన సమాచారం, ప్రభుత్వ పథకాలు, సాంకేతిక సలహాలు ఒకే వేదికపై అందేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.రైతులకు మేలు చేసే ఆధునిక వ్యవసాయ పద్ధతులు, ప్రత్యామ్నాయ పంటల సాగు, వాతావరణ మార్పులకు అనుగుణంగా వ్యవసాయ ప్రణాళికపై కిసాన్ మేళా ద్వారా విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎల్ కిషోర్ కుమార్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైవి గణేష్, డియార్వో విజయలక్ష్మి, ఆత్మ పిడి విజయ నిర్మల,నిడిసివో నీరజ, ఎలక్ట్రిసిటీ ఎస్. ఇ ఆనందం ,ఆర్ డబ్యూ ఎస్ ఇ ఇ నిర్మల,ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్ రావు వ్యవసాయ శాఖ అధికారి విజయ్ భాస్కర్, పశుసంవర్ధక శాఖ అధికారి బాలాజీ, ఫిషరీస్ , డిఆర్డిఓ నాగ పద్మజ,సిపివో చంద్రకళ తదితర సంబంధితశాఖల అధికారులు పాల్గొన్నారు.

దీపావళి పర్వదినాన నేతకాని కులస్తుల ప్రత్యేక బతుకమ్మ

సీతంపేటలో సంప్రదాయబద్ధంగా బతుకమ్మ వేడుకలు.

ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



హనుమకొండ జిల్లా ప్రతి నిధి పరివర్తన ఆవాజ్ తెలుగు దినపత్రిక నవంబర్ 10:హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం సీతంపేట గ్రామంలో దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని నేతకాని కులస్తులు ప్రత్యేక బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తరతరాలుగా వస్తున్న తమ ప్రత్యేక సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, దీపావళి పండుగ సందర్భంగా ప్రత్యేకంగా బతుకమ్మను పేర్చి పూజలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు, హనుమకొండ జిల్లా డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంటకట్రంరెడ్డి,పాల్గొని బతుకమ్మ వేడుకలను తిలకించి,వేడుకల్లో పాల్గొన్నారు.దీపావళి పండుగ వేళ ప్రత్యేకంగా నిర్వహించిన ఈ బతుకమ్మ వేడుకలతో సీతంపేట గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ... తరతరాలుగా వస్తున్న మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ ప్రత్యేకంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. దీపావళి పర్వదినాన ప్రత్యేకంగా బతుకమ్మను పేర్చి, పూజలు నిర్వహిస్తూ, సంప్రదాయ పాటలు, ఆటలతో వేడుకలు జరుపుకోవడం మన సాంస్కృతిక వైభవానికి నిదర్శనమని పేర్కొన్నారు.ప్రతి కులం, ప్రతి సమాజానికి ప్రత్యేకమైన ఆచారాలు, సంప్రదాయాలు ఉంటాయని, వాటిని గౌరవిస్తూ భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మన పూర్వీకులు అందించిన సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవడం ద్వారా మన మూలాలను, మన ప్రత్యేక గుర్తింపును నిలబెట్టుకోగలమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రేణుకుంట్ల అశోక్,మండల మాజీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, ఆత్మకూరు మార్కెట్ వైస్ చైర్మన్ తిరుపతి,66వ డివిజన్ అధ్యక్షులు గొర్రె కిరణ్,14వ డివిజన్ అధ్యక్షులు సయ్యద్ ఇంతియాజ్,సీనియర్ నాయకులు,మండల ముఖ్య నాయకులు,సర్పంచులు, నేతకాని కులస్తులు, గ్రామ పెద్దలు,గ్రామ నాయకులు, మహిళలు, యువకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తోకల రవీందర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



హనుమకొండ జిల్లా ప్రతినిధి పరివర్తన అవాజ్ తెలుగు దినపత్రిక నవంబర్ 10:హసన్‌పర్తి మండలం సీతంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోకల లక్ష్మారెడ్డి సోదరుడు తోకల రవీందర్ రెడ్డి ఇటీవల మృతి చెందడంతో, వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు హన్మకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంటకట్రంరెడ్డి తో కలిసి వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మృతికి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ఈ కష్ట సమయంలో వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రేణుకుంట్ల అశోక్,మండల మాజీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, ఆత్మకూరు మార్కెట్ వైస్ చైర్మన్ తిరుపతి,66వ డివిజన్ అధ్యక్షులు గొర్రె కిరణ్,14వ డివిజన్ అధ్యక్షులు సయ్యద్ ఇంతియాజ్,సీనియర్ నాయకులు,మండల ముఖ్య నాయకులు,సర్పంచులు, నేతకాని కులస్తులు, గ్రామ పెద్దలు,గ్రామ నాయకులు, మహిళలు, యువకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థినీల పట్ల అసభ్య ప్రవర్తన.. ఉపాధ్యాయుడిపై చర్యలకు డిమాండ్



పరివర్తన అవాజ్ తెలుగు దినపత్రిక నవంబర్ 10: గౌరవప్రదమైన వృత్తిలో ఉండి కన్న బిడ్డలుగా చూసుకోవాల్సిన విద్యార్థినీలను చిన్నారులు అని చూడకుండా భరితెగించి కామ వాంఛతో ఇల్లందు జేబీఎస్ పాఠశాల ఉపాధ్యాయుడు వెంకటరాములు అసభ్యంగా ప్రవర్తించిన తీరు బహిరంగమైనా చర్యలు తీసుకోవడంలో అధికారుల నిర్లక్ష్యం ఎందుకని పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ,మరో వర్గం పి డి యస్ యూ రాష్ట్ర కార్యదర్శి ఎ.సాంబ, పి డి యస్ యూ జిల్లా కార్యదర్శి జె.గణేష్ అన్నారు.మంగళవారం పిడిఎస్యు విద్యార్థి సంఘాలు డీఈఓ శంభు ప్రసాద్ ను కలిసి వెంకట్రాములు నీ విధులు నుండి తొలగించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలల లో కూడా విద్యార్థినీలకు భద్రత లేకపోవడం బాధాకరమని అన్నారు. ఒకపక్క అసౌకర్యాలు, మరోపక్క ప్రైవేట్ విద్య వ్యవస్థతో పోటీ తో ముందుకు సాగలేని ప్రభుత్వ బడిలో కొద్దిపాటి నమ్మకంతో వచ్చిన విద్యార్థినీలకు బడి ఒడిలోనే కామంతో కండ్లు మూసుకుపోయిన ఉపాధ్యాయుడే కాటు వేసే దుస్థితి ఏర్పడితే విద్యార్థినీలకు రక్షణ ఎవరు కల్పిస్తారని, ప్రభుత్వ బడిని ఎవరు కాపాడుతారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంకట రాములు చేసిన తప్పును కప్పిపుచ్చుకోవడం కోసం ఒక్కరిద్దరూ మహిళా ఉపాధ్యాయుల సహకారం తీసుకొని పాఠశాలలో ఉపాధ్యాయుల మధ్య కులాల వైరుధ్యం ఉన్నట్లుగా చిత్రీకరించి కొంతమంది రాజకీయ పెద్దలను రంగంలోకి దింపి సమస్య నుండి తప్పించుకునే ప్రయత్నాన్ని వెంకట రాములు కొనసాగిస్తున్నాడని అన్నారు. మైనర్ విద్యార్థినీలను అవమానపరిచిన విషయం బయటకు వస్తే పరువు పోతుందనే తల్లిదండ్రుల బలహీనతను ఆసరాగా తీసుకొని విద్యార్థులను బెదిరింపులకు గురిచేసి వాస్తవ విషయాలు చెప్పొద్దని పాఠశాలకు లీవ్ పెట్టకుండా ఊరూరు తిరిగి విద్యార్థినీల తల్లిదండ్రులను క్షమాపణ కోరుతున్న వైనం వెంకట్ రాములు నుండి ఉన్నా అధికారుల నుండి స్పందన కరువైందని అన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి స్పందించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నేర సమీక్షలో ఎస్పీ రోహిత్ రాజు కీలక ఆదేశాలు





పరివర్తన అవాజ్ తెలుగు దినపత్రిక నవంబర్ 10 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ అధ్యక్షతన నెలవారీ నేర సమీక్ష సమావేశం మంగళవారం నాడు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని నేర పరిస్థితులు, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి, కోర్టు సంబంధిత అంశాలపై పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు.నినిప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తుతో నేరస్తులకు శిక్ష పడేలా చేసి బాధితులకు న్యాయం అందించాలని ఎస్పీ ఆదేశించారు. హత్య కేసులకు సంబంధించిన పెండింగ్ దర్యాప్తులను త్వరితగతిన పూర్తి చేసి, పటిష్టమైన ఆధారాలు సేకరించాలని సూచించారు. దర్యాప్తులో జాప్యం, నిర్లక్ష్యాన్ని సహించేది లేదని హెచ్చరించారు.పెండింగ్‌లో ఉన్న నాన్ బెయిలబుల్ వారెంట్ల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని, నిందితులను గుర్తించి అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచాలని ఆదేశించారు. స్టేషన్ వారీగా వారెంట్ల అమలును సమీక్షిస్తూ పెండింగ్ సంఖ్యను తగ్గించాలని సూచించారు.నినిఎన్‌డీపీఎస్ కేసుల్లో నిందితుల ఆర్థిక మూలాలను గుర్తించి సమగ్ర ఫైనాన్షియల్ ఇన్వెస్టిగేషన్ చేపట్టాలని, అక్రమంగా సంపాదించిన ఆస్తులను గుర్తించి చట్టపరంగా జప్తు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పిఐటి ఎన్డిపిఎస్ కింద నిర్బంధ ప్రతిపాదనలు, పెండింగ్ అంశాలు, తాజా అప్‌డేట్స్‌ను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ నేరస్తులపై చర్యలు చేపట్టాలని ఆదేశించారు.గంజాయి అక్రమ రవాణా, విక్రయం, వినియోగంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, గంజాయి వినియోగదారులను గుర్తించి వైద్యుల సూచనల మేరకు డి-అడిక్షన్ సెంటర్లకు తరలించాలని ఆదేశించారు. గంజాయి వల్ల కలిగే అనర్థాలపై యువత, విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు.నినిమహిళలు, బాలికలు, చిన్నారుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ భరోసా కేంద్రం, షీ-టీమ్స్ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. మహిళలపై నేరాలు, పోక్సో, ఎస్సీ/ఎస్టీ, మిస్సింగ్ కేసులు, రౌడీ షీట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సీసీటీవీ నెట్‌వర్క్‌ను బలోపేతం చేసి డైల్-112 ఫిర్యాదులపై తక్షణ స్పందన అందించాలని తెలిపారు.నినిఈ సమావేశంలో కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్, మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి, ఇల్లందు డీఎస్పీ వెంకన్న బాబు, డీసీఆర్‌బీ డీఎస్పీ మల్లయ్య స్వామి, భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్‌తో పాటు జిల్లాలోని సీఐలు, ఎస్ఐలు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.